నేటి దినపత్రిక
# సూర్య
శుక్రవారం
9 ఫిబ్రవరి
2024
పేజీలు 8
పల్నాడు జిల్లా

## జనసేన, టీడీపీ, బీజేపీతో
# అసెంబ్లీ సీట్ల మార్పు తథ్యం..!



- సామాజిక కోణంలోనే కూర్పు
- మొహమాటాలకు తావులేకుండా నిర్ణయం
- ఇప్పటికే తెనాలిలో ఆలపాటికి నో టిక్కెట్
- నర్సరావుపేట వైపు చూస్తున్న జనసేన,బీజేపి
- అవసర మనుకుంటే త్యాగాలు తప్పవంటోన్న టిడిపి
- ఈనెల చివరి వారంలో పల్నాడు సీట్లు కొలిక్కి
- నర్సరావుపేట టిడిపి ఎంపి అభ్యర్థిగా కృష్ణదేవరాయలు
- టిడిపి, జనసేనకు కేటాయించే సీట్లు 50 టూ60
- ఆందోళన పడుతోన్న టిడిపి ఆశావహులు, ఇన్‌ఛార్జులు

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతోన్న టిడిపి, జనసేన పార్టీలు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాను ప్రాతిపధికగా చేసుకుని సామాజిక వర్గాల వారీగా టిక్కెట్లు పై కసరత్తు చేసిప అధినేతలు త్వరలోనే అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం అందుతోంది. అధికార వైసిపికి మిగతా 3వ పేజీలో



## ఆత్మగౌరవ పోరాటాన్ని
# రాష్ట్ర వ్యాప్తంగా తీసుకెళతా..!

- అధిష్టానం పట్టించుకోలేదు
- స్థానిక ఎమ్మెల్యే కాసు అవమానించారు
- పార్టీలో పెత్తందార్ల పెత్తనం నడుస్తోంది
- బడుగులకు స్థానం, గౌరవం లేదు
- 37 ఏళ్ల నా రాజకీయ ప్రస్థానంలో మచ్చలేని నేతగా ఎదిగాను
- ఆత్మగౌరవ సభలో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి భావోద్వేగ ప్రసంగం

పిడుగురాళ్ల ప్రతినిధి,
పిడుగురాళ్ల, మేజర్ న్యూస్

ఆత్మగౌరవం మీద దెబ్బ కొట్టారు.. ఆత్మగౌరవం కంటే పదవులేమి పెద్దవి కావు.. ఇకనుంచి ఆత్మగౌరవ పోరాటాన్ని కొనసాగిస్తాను.. దీనిని రాష్ట్రవ్యాప్తంగా తీసుకువెళ్తానని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి భావోద్వేగంగా మాట్లాడారు. గురువారం పిడుగురాళ్ల సత్యసాయి కళ్యాణమండపం ఆవరణంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆవిర్భావ పిల్లర్ నైన నేను మిగతా 3వ పేజీలో

## బీజేపీతో పొత్తు..
# లాభమా..! నష్టమా..!!



**అంతర్మధనంలో టిడిపి,జనసేన**

- అధికారంలోకి వస్తే ముస్లీంల 4 శాతం రిజర్వేషన్ ఎత్తివేత
- అమిత్‌షా వ్యాఖ్యలపై ముస్లింలలో ఆగ్రహం
- కాషాయ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకతపై ఆరా
- సర్వేల ఆధారంగా పొత్తులపై క్లారిటీ
- బీజేపితో పొత్తు టిడిపి నష్టమంటోన్న విశ్లేషకులు

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

మారుతోంది. పార్టీల వైఖరి పట్ల ఓటరు అభిప్రాయం మారుతోంది. ఇప్పటి వరకు విమర్శలు ..ప్రతి విమర్శలు చేసుకున్న ప్రధాన పార్టీల నేతలు రిజర్వేషన్ లాంటి తేనె తెట్టెను గెలికారు. ఫలితంగా తేనే రావటంఏమో గాని తేనె టీగ లాంటి ఓటరు మాత్రం తమ మనోభావాన్ని మార్చుకుంటున్నట్లుగా తెలుస్తోంది. రిజర్వేషన్లకు సంబంధించి ఏ పార్టీ అయినా ఆచి తూచి వ్యవహరిస్తాయి. కాని బిజేపి అగ్రనేత, కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా మిగతా 3వ పేజీలో

## యాత్ర 2 సినిమాను వీక్షించిన ఎమ్మెల్యే బొల్లా




వినుకొండ, మేజర్‌న్యూస్

యాత్ర-2 సినిమా షో కార్యకర్తలతో కలిసి వీక్షించిన వినుకొండ శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు , వారి తనయులు యువ నాయకులు బొల్లా గిరిబాబు లు థియేటర్లో సందడి చేశారు.యాత్ర-2 సినిమా గురువారం విడుదల సంధర్భంగా వినుకొండ పట్టణంలోని వై. యస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ కార్యలయం దగ్గర నుండి భారీ ర్యాలీగా సినిమా థియేటర్ దగ్గరకు చేరుకొని అక్కడ కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి అనంతరం కార్యకర్తలతో కలసి సినిమా వీక్షించటం జరిగింది. కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రానికి ప్రెషర్ కుక్కర్ బహుకరణ



వినుకొండ, మేజర్‌న్యూస్

విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం వారి ఆధ్వర్యంలో స్థానిక శ్రీనివాస నగర్ లోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి కేంద్రంలో అవసరమై నటువంటి ప్రెషర్ కుక్కర్ , పప్పు కుక్కర్ లు అందజేశారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో ఉన్నటువంటి చిన్నారులకు మిఠాయిలు పంచి పెట్టారు. భువనగిరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం వారి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. సంఘ సభ్యుల సహకారంతో భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. చిన్నారులు చక్కగా చదువుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని వారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఏ.రామలింగేశ్వరరావు, పి. నారాయణ, బి.పి.ఎస్. సుందరరావు, వై వి. సుబ్బయ్య శర్మ, జి. నాగేంద్రుడు, పులుపుల రాము, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

## మీ పార్టీ పుట్టుకే ఒక ఫేక్

- టిడిపి నాయకుల విమర్శ




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

కేంద్ర ప్రభుత్వ పెద్దల ఆహ్వానం మేరకు ఢిల్లీ బయలు దేరిన వెళ్లిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, ఢిల్లీ చేరక ముందే.. మీ ఫేక్ గ్రాఫిక్స్, ఫేక్ వీడియోస్ తో , అభూత కల్పన తో తప్పుడు వీడియోస్ పెట్టటం మీ దివాళ కోరుతనంతో మీ దిగజారుడు విధానాన్ని బయట పెట్టుకున్నారని అధికార పార్టీ పై తెలుగుదేశం పార్టీ నాయకులు నిప్పులు చెరి గారు. గురువారం స్థానిక ఎన్టీఆర్ భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మీ పార్టీ పుట్టుకే ఒక ఫేక్....ఈ 5 సంవత్సరాల బ్రతుకు అంతా అభివృద్ధిని గాలికి వదిలేసి, ముఖ్యమంత్రి జగన్ కేసుల కోసం ఢిల్లీ కి వంగి, వంగి సలాములు కొట్టటానికే సరిపోయింది. ఇది జగ మేరిగిన సత్యం... కాదా...!? అని వారు ప్రశ్నించారు.మీరు, మీ పద్దతులను మార్చుకోక పోతే ప్రజలు మిమ్మలను, మీ వై సి పి ప్రభుత్వాన్ని ఇంటికి పంపటానికి సిద్ధంగా ఉన్నారని... తెలుసుకోండంటూ వారు హితవు పలికారు. ఈ సమావేశం లో రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు గన్నమనేని శ్రీనివాసరావు, సినియర్ నాయకులు జింకా లోకేశ్వరరావు, దేవతి శివప్రసాదరావు పాల్గొన్నారు.

# చీరల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



వినుకొండ మేజర్‌న్యూస్

నియోజకవర్గం లోని ఆడపడుచులకు శుభాకాంక్షలతో మీ అన్న గా చిరు కానుకగా చీరలు అందిస్తున్నామని శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు తెలియజేశారు. జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని ప్రతి ఒక్క అక్కాచెల్లెమ్మలకు పండుగ కానుక ను అందించటమే ప్రధాన ఉద్దేశం అని శాసనసభ్యులు బొల్లా తెలిపారు.వినుకొండ పట్టణంలోని పలు వార్డుల్లో చీరల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, సంవత్సరం లో తొలి పండుగ పెద్ద పండుగ అయిన సంక్రాంతి పండుగ నాటి నుండి వినుకొండ నియోజకవర్గంలోని ప్రతి అడపడుచుకు తాను అన్న గా భావించి పండుగకు కానుక గా చీర పంపిణీ చేయటం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. పండుగ అందరూ ఎంతో సాంప్రదాయ పద్ధతిలో జరుకుంటారని, రైతులందరికీ ఈ పండుగ ప్రధానమైనదని, అన్నారు. ఆ భగవంతుడి చల్లని దీవెనలు మనందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఆయా అవార్డుల మహిళలు పాల్గొన్నారు.

# జనసేన జెండా దిమ్మె ఆవిష్కరణ

శావల్యాపురం, మేజర్‌న్యూస్

మండలం లోని శానంపుడి గ్రామంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన జనసేన జెండా దిమ్మె ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేసిన నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను రాయల్ , శావల్యాపురం మండల అధ్యక్షుడు అడపాల అనిల్ కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి శానంపూడి, కొత్తలూరు చెందిన 50 కుటుంబాలు అధికార పార్టీ వైసీపీని వీడి జనసేన పార్టీలో చేరటం జరిగింది. పార్టీలో చేరిన వీరందరికీ నాగశ్రీను కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాగశ్రీను మాట్లాడుతూ ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన శానంపూడి గ్రామ పార్టీ నాయకులకు అభినందనలు తెలిపారు.అదేవిధంగా పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తాం, నియోజకవర్గంలో వైసీపీ పూర్తిగా ఖాళీ అయిపోతుంది అనటానికి ఈ చేరికలే ఒక నిదర్శనం,రాబోయే ఎన్నికలలో



జనసేన- తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది అని అన్నారు. కార్యక్రమంలో శానంపూడి అధ్యక్షుడు ఆవుల గోపాల కృష్ణ , గౌరవ అధ్యక్షుడు చెన్నం శెట్టి వెంకయ్య , చిన్నంశెట్టి అంజయ్య, చెన్నం శెట్టి వెంకటేశ్వరరావు ,మండల ఉపాధ్యక్షుడు బందారి వీరాంజి , కొమ్మిశెట్టి వీరాంజి , కాసా సుబ్బయ్య, బందారి శ్యాం బాబు రామిశెట్టి వెంకటరామ ఏటుకూరి వీరాంజి అయ్యప్ప , కోటి , గోపి, అశోక్, శావల్యాపురం మండలం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ల్యాండ్ టైటిలింగ్ చట్టం 27/23 ను వెంటనే రద్దు చేయాలి



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సామాన్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసే ల్యాండ్ టైటిలింగ్ చట్టం 27/23 ను వెంటనే రద్దు చేయాలని సీనియర్ న్యాయవాది నీలగిరి కోటయ్య డిమాండ్ చేశారు. సత్తెనపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిలే దీక్షలు గురువారం మూడవ రోజుకు చేరుకొన్నాయి. న్యాయవాదులు సందేపోగు బాబురావు, నీలగిరి కోటయ్య, జూపల్లి శేషయ్య, ప్రజా సంఘాల సీనియర్ నాయకులు దావులూరి కోటేశ్వరరావు, మస్తాన్ వలి ఈ రిలే దీక్షల్లో పాల్గొన్నారు. ఈ శిబిరాన్ని అనేకమంది ప్రజా సంఘాల నాయకులు సందర్శించి, తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ శిబిరాన్ని ఉద్దేశించి పూజల వెంకట కోటయ్య, దివ్వెల శ్రీనివాసరావు, చిలుకా చంద్రశేఖర్, నీలగిరి కోటయ్య లు మాట్లాడారు. శిబిరాన్ని సందర్శించిన వారిలో న్యాయవాదులు జి.మార్క్ రావు, దాసరి జ్ఞాన్ రాజ్ పాల్, సర్వేపల్లి సీతయ్య, ఏ.వి కృష్ణారెడ్డి, పూర్ణ ,సీనియర్ న్యాయవాది బొక్కా సంగీతరావు, సూరే వీరయ్య లు ఉన్నారు.

# ఉచిత వైద్య శిబిరం అభినందనీయం: మాజీ ఎమ్మెల్యే మక్కెన

వినుకొండ, మేజర్‌న్యూస్

పట్టణంలోని 11వ వార్డ్ రైలు పేట నందు మక్కెన మహేష్ ఆధ్వర్యంలో హెల్ప్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.సిబిరానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు పాల్గొనడం జరిగింది. ఈ నేపథ్యంలో మక్కెన మల్లికార్జున రావు మాట్లాడుతూ మెగా వైద్య శిబిరాన్ని పేద ప్రజలందరూ వినియోగించు కోవాలని కోరారు ఇక్కడ ఉచిత మందుల మరియు అలాగే గుండె సంబంధించిన ఈసీజీలు సదు పాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. మక్కెన మహేష్ వారి మిత్ర బృందానికి భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరారు. ఈరోజు నిర్వహించిన క్యాం పు నందు 15 మందిని గుర్తించి వారికి ఉచితంగా చికిత్సలు అంద జేస్తామని మధ్యాహ్నం మహేష్ తెలి పారు. ఈ కార్యక్రమంలో గుంటగల ప్రసాద్ గుత్తా శ్రీకాంత్ దావులూరి మునయ్య మొలక సీతయ్య బోడెపూడి నాగేశ్వరావు నాగూర్ మరియు మక్కెన యూత్ సభ్యులు పాల్గొన్నారు శుభాకాంక్షలు తెలియజేశారు.



# పై నుంచి పడి వ్యక్తి మృతి





**దాచేపల్లి మేజర్ న్యూస్ :** చెట్టినాడ్ సిమెంట్ ఫ్యాక్టరీలో కొత్తగా వ్యాగన్ లోడింగ్ సెక్షన్ నిర్మిస్తుండగా వెల్డింగ్ పనులు చేసే నిమిత్తం బీహార్ కి చెందిన శివకుమార్ ఠాకూర్ 56సంవత్సరాల వ్యక్తి ప్రమాదవశత్తు 40అడుగుల ఎత్తులో నుంచి పడిపోయినాడు. ప్రాథమిక చికిత్స అనంతరం పిడుగురాళ్ల లోని ప్రవేట్ హాస్పిటల్కి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. దాచేపల్లి సి.ఐ. ఎ.సురేంద్ర బాబు ప్రమాద స్థలము ను పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆత్మగౌరవ పోరాటాన్ని.. రాష్ట్రవ్యాప్తంగా తీసుకువెళతా



(మొదటి పేజీ తరువాయి)

అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్నాను అన్నారు. తన 37 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో మచ్చలేని నాయకుడిగా ఎదిగానన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించి నన్ను గుండెల్లో పెట్టి చూసుకున్నారన్నారు. ఈ నేపథ్యంలో 2019లో తనకు అవకాశం ఇవ్వకపోయినా స్థానికేతరుడైన కాసు మహేష్ రెడ్డిని గురజాలకు పంపిస్తే.. గతంలో ఎన్నడూ లేని మెజారిటీతో అతని గెలిపించమన్నారు. గెలిచిన దగ్గరనుంచి తన ఆధిపత్య స్వభావాన్ని చూపించారు అన్నారు. అనేక అవమానాలు చేశారన్నారు. తన నమ్ముకున్న కార్యకర్తలకు నాయకులకు ఎలాంటి గౌరవం ఇవ్వకుండా అవమానించారన్నారు. ఈ నేపథ్యంలో అనేకమార్లు అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి ఫలితం కనిపించలేదు అన్నారు. పార్టీ ఆవిర్భావంలో నేనొక సభ్యునిగా భావించి.. ఎన్ని అవమానాలు జరిగినా దిగమింగుకున్నాను అన్నారు. ఈ నేపథ్యంలో 2024 ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నాను అన్నారు. అయితే తనకు టికెట్ రాకుండా పార్టీ పెద్దలతో లాలూచీపడి కాసు మహేష్ రెడ్డి బీరసారాలు చేశాడని ఆరోపించారు. అధిష్టానం కూడా పట్టించుకోలేదన్నారు. దీంతో తన ఆత్మ అభిమానం దెబ్బతిన్నది అన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్న పార్టీ గెలుపు కోసం నిరంతరం కృషి చేశానన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీలను సంఘటితం చేసి పార్టీ దరికి చేర్చానన్నారు. ఇలాంటి తరుణంలో నాకు సముచిత గౌరవం ఇవ్వకపోయినా పర్వాలేదు కానీ.. అవమానానికి గురి చేశారు అన్నారు. కొందరు లేనిపోని బురదజల్లే కార్యక్రమాలు చేపడితే అది నేనే చేశాను అన్న భావనతో అధిష్టానం ఉండటం బాధాకరమన్నారు. పార్టీలో పెత్తందారుల పెత్తనం నడుస్తుంది అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి చేస్తున్న అనేక అవమానాలకు గురిచేసాయన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో బడుగు వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాటం చేస్తానన్నారు. దీనిని రాష్ట్రవ్యాప్తంగా తీసుకువెళ్తానన్నారు. బడుగుల ఆత్మగౌరం కోసం తాను ఏ స్థితికి అయినా వెళతానని జంగా పేర్కొన్నారు. నియోజకవర్గంలో అదిరింపులు బెదిరింపులు చేస్తున్నారని, ఇవి ఎల్లకాలం సాగవు అన్న సంగతి గుర్తు పెట్టుకోవాలని పరోక్షంగాఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి హెచ్చరించారు.ఇదిలా ఉండగా, సభలో ప్రముఖ వైద్యులు, గతంలో గురజాల కాంగ్రెస్ అభ్యర్థిగా నిలుచున్న ఆలా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నియోజకవర్గంలో అహంకారపూరిత పాలన సాగుతుందన్నారు. కనీసం ప్రోటోకాల్ కూడా పాటించకుండా ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి పాలన సాగించటం ఏ రాజ్యాంగమని ఆలా వ్యాఖ్యానించారు. ఎంపీ లావు కృష్ణదేవరాయలు, ఎంపీ బాలశౌరి తదితర నేతలను దూరం చేసుకుంటున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారానికి దూరం అవుతున్నారన్న విషయాన్ని గ్రహించలేకపోవటం బాధాకరమన్నారు. ఆత్మీయ సమ్మేళనానికి పలు గ్రామాల నుంచి జంగా ఆత్మీయులు విశేషంగా తరలివచ్చారు.

# బిజేపితో పొత్తు.. లాభమా..! నష్టమా..!!

(మొదటి పేజీ తరువాయి)

మాత్రం రిజర్వేషన్ లాంటి తేనె తెట్టెను కదిలించి ముస్లిం మైనారిటీల మనోభావాలపై దెబ్బకొట్టి వారి ఆగ్రహానికి గురయ్యారు. ఇప్పటికే బీజేపి అంటేనే విరుచుకు పడుతోన్న ముస్లిం మైనార్టీలు బీజేపి వెంట నడుస్తున్న పార్టీలపై కూడా అభిమానం చూపడం లేదు. ఈనేపథ్యంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, జనసేన, బీజేపి పొత్తు కుదరబోతోందన్న ప్రచారం జరుగతోన్న క్రమంలో టిడిపి, జనసేన ను అభిమానించే ముస్లింలలో ఆ పార్టీలకు కూడా దూరంగా ఉండాలన్న భావన వారిలో వ్యక్తమవుతున్నట్లు సమాచారం అందుతోంది. ఇదిలావుండగా, 2023 ఏప్రిల్ మాసంలో కర్ణాటక ఎన్నికల ప్రచారంలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు తీసి వేస్తామని బహిరంగంగా ప్రకటించడంతో అప్పటి వరకు కొద్దోగొప్పో బిజేపిని అభిమానించే ముస్లిం సోదరులు ఇప్పుడు దూరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో సుమారు 95 నియోజకవర్గాలలో తీవ్ర ప్రభావం చూపే ముస్లిం ఓటర్లు ఇప్పుడు బీజేపి అంటే మండి పడుతున్నారు. హిందూ భావజాలాన్ని పునికి బీజేపి పునికి పుచ్చుకుందని ఆరోపణలు వెల్లు వెత్తుతున్న నేపథ్యంలో అమిషా ఈ ప్రటకన చేయడం జీర్ణించుకోలేని విషయంగా పలువురు రాజకీయ వేత్తలు అభిప్రాయ పడుతున్నారు. రాయలసీమ లోని 52 నియోజకవర్గాలు, దక్షణ ఆంధ్రప్రదేశ్లోని గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కృష్ణా జిలాలోని సుమారు 95 నియోజకవర్గాలలో సుమారు 11 నుంచి 15 శాతం ముస్లిం ఓటింగ్ ఉన్న తరుణంలో అమిషా వ్యాఖ్యలు వారిలో కసిని రేపుతున్నాయి. ఈనేపథ్యంలో టిడిపి, జనసేన, బిజేపి పొత్తుతో 2024 ఎన్నికలకు వెళుతున్నామని జనసేన అధినేత పవన్ కళ్యాన్ తేల్చి చెప్పిన క్రమంలో ముస్లిం ఓటర్లు ఈ పొత్తుకు ఓట్లు వేస్తారా..? అన్న చర్చ సర్వత్రా జరుగుతుంది. గుంటూరు జిల్లాలోని 17 నియోజకవర్గాలు ఉన్న క్రమంలో ఆయా నియోజకవర్గాలలో కూడా సుమారు 11 నుంచి 15 శాతం ముస్లిం ఓటర్ల



భ్రావం ఉందని తెలుస్తోంది. అయితే గతంలో కొంత సమస్యలు ఉత్పన్న మైనప్పటికీ అవి అంతగా ప్రభావాన్ని చూపలేదు.ఈ నేపథ్యంలో ఇప్పటికే మైనార్టీలకు సక్రమంగా ప్రాతినిధ్యం ఇవ్వడంలేదని వారిపై దాడులు భావిస్తున్న తరుణంలో అమిత్షా వ్యాఖ్యలు అప్పట్లో దుమారం రేపాయి. కాగా అమిషా వ్యాఖ్యల ప్రభావం కర్ణాటక ఎన్నికల్లో తీవ్ర పభ్రావం చూపింది. ఫలితంగా బీజేపి ఓడిపోవడానికి ఇదోక ప్రధాన కారణంగా అప్పట్లో రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

**టిడిపి, జనసేన, బిజేపి కలయికతో మారనున్న రాజకీయ సమీకరణం:**

2024 ఎన్నికల్లో విజయం సాధించాలన్న భావనతో ఉన్న టిడిపి, జనసేన పార్టీలకు బిజేపి కలయికతో విజయావకాశాలు సన్నగిల్లే అవకాశాలు ఎక్కువగా కన్పిస్తున్నాయన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది. కేంద్ర మంత్రి అమిషా ప్రకటన నేపథ్యంలో 2024 ఎన్నికల్లో బిజేపి అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్ల ను తీసి వేస్తామని బహిరంగంగా చెప్పిన నేపథ్యంలో ముస్లిం మైనారిటి వర్గాల ఓట్లు దూరమయ్యే అవకాశాలు ఎక్కువగా కన్పిస్తున్నాయి.ఇప్పటి వరకు టిడిపి కలయికను దూరంగా ఉండాలని భావిస్తున్న కమల నాధులు కర్నాటక ,తెలంగాణా ఓటమితో ఖంగుతిని టిడిపికి దగ్గరయ్యేందుకు చూస్తున్నారన్న వ్యాఖ్యలు విన్పిస్తున్నాయి.అయితే పొత్తు ఉంటుందని కుండ బద్దలు కొట్టిన పవన్ కళ్యాన్ తదనంతర పరిణామాలను పరిగణలోకి తీసుకోలేక పోయారన్న భావన కూడా సర్వత్రా వ్యక్తమవుతోంది.

**ప్రధాన పార్టీలలో జరుగుతున్న చర్చ:**

అమిత్ షా వ్యాఖ్యల కలకలం ప్రధాన పార్టీలలో తీవ్రంగా చర్చ జరుగుతున్నట్లు సమాచారం అందుతోంది. దక్షిణ భారత దేశంలో సుస్థిత స్థానాన్ని సంపాదించాలన్న లక్ష్యంతో హిందుత్వ ఎజెండాతో ముందుకు వెళితే ఎలా ఉంటుందన్న వ్యఊహంతో అమిషా ఈ ప్రకటన చేసి ఉంటారని భావిస్తున్నప్పటికీ ముస్లిం మైనార్టీ వర్గాలలో మాత్రం ఆగ్రహంఏ మాత్రం సందేహం లేదు. ఈ నేపథ్యంలో టిడిపి,జనసేన,బిజేపి కలయిక ఎలా ఉంటుంది..ఈ పొత్తును ముస్లిం వర్గాలు ఆమోదిస్తాయా అన్న కోనంలో కూడా ప్రధాన పార్టీలలో చర్చకు దారి తీసింది.

**కాషాయ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకతపై ఆరా..?**

అమిత్ షా వ్యాఖ్యల నేపథ్యంలో కాషాయ పార్టీపై ముస్లిం మైనారీలలో వస్తున్న వ్యతిరేకత ఎలా ఉంది అన్న కోణంలో టిడిపి ఆరా తీసినట్లు సమాచారం. అదే విధంగా పార్టీ పరంగా కూడా సర్వే చేయించారని కూడా తెలుస్తోంది.ఈక్రమంలో కొంత స్పష్టత ఉన్నప్పటికీ బిజేపి కలయిక విషయంలో ముందుకే వెళ్ళాని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

**పల్నాడు జిల్లాలో పూర్తి స్థాయి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది..?**

95 నియోజకవర్గాలలో అమిత్షా వ్యాఖ్యలను పూర్తి స్థాయిలో పరిగణలోకి తీసుకున్న ముస్లీ మైనార్టీలు ప్రధానంగా పల్నాడు జిల్లాలోని సుమారు 17 లక్షల ఓటర్లలో 11.46 శాతం ముస్లిం ఓటర్లు ఉన్నారు. మాచర్ల,గురజాల, సత్తెనపల్లి, పెదకూరపాడు, చిలకలూరి పేట, నర్సరావుపేట, వినుకొండ నియోజకవర్గాలలో మైస్లిం మైనార్టీల ఓటర్లు అధికంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికలు కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న తరుణంలో బిజేపితో పొత్తు లాభమా... నష్టమా..? అన్న కోనంలో ఆయా పార్టీలలో చర్చ జరుగుతున్నట్లుగా తెలుస్తోంది.

# జనసేన, టిడిపి, బీజేపితో అసెంబ్లీ సీట్ల మార్పు తథ్యం..!

(మొదటి పేజీ తరువాయి)

ధీటుగా అభ్యర్థులను రంగంలోకి దించాలని భావిస్తున్న నేపథ్యంలో అనేక అంశిల ప్రాతిపధికన అభ్యర్థులను ఖరారు చేస్తున్నాట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అవసరమనుకుంటే సీనియర్లను కూడా పక్కకు నెట్టే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా పల్నాడు జిల్లాలోని ఏడు నియోజకవర్గాలపై దృష్టి సారించిన టిడిపి అధిష్టానం అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. 2019లో పోటీ చేసిన గురజాల, వినుకొండ, చిలకలూరిపేట నియోజకవర్గాలు మినహా మాచర్ల కు జూలకంటి బ్రహ్మారెడ్డి, సత్తెనపల్లికి టిడిపిలో చేరిన కన్నా లక్ష్మినారాయణ, పెదకూరపాడుకు 2019లో కొమ్మాలపాటి శ్రీధర్ పోటీ చేశారు. నర్సరావుపేటలో అరవిందబాబు పోటీ చేశారు.అయితే పెదకూరపాడుకు ఈ సారి భాష్యం ప్రవీణ్ లేదా ఆలపాటి రాజేంద్రప్రసాద్కు ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదే విధంగా నర్సరావుపేట సీటును జనసేన అడుగుతున్నట్లుగా తెలిసింది.ఇదిలావుండగా,బీజేపిలో పొత్తు కుదిరిన నేపథ్యంలో నర్సరావుపేట ఎంపి, ఎమ్మెల్యే సీటును బీజేపికి అడుగుతున్నట్లుగా తెలుస్తోంది. ఒక వేళ అదే నిజమైతే టిడిపి నుంచి నర్సరావుపేట ఎంపి స్థానానాకి పోటీ చేస్తారని భావిస్తున్న లావు కృష్ణదేవరాయలను ఎక్కడ నుంచి పోటీ చేయించాలన్న దానిపై కూడా టిడిపి అధిష్టానం యోచన చేస్తున్నట్లు సమాచారం. ఇదిలావుండగా గురజాల నియోజకవర్గంలో ఇప్పటి వరకు 6 సార్లు టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి యరపతినేని శ్రీనివాసరావు ఏడవ సారి పోటీ చేయనున్నట్లు వెల్లడించారు. అదే విధంగా రెండున్నర దశాబ్దాలుగా మాచర్లలో టిడిపి జెండా ఎగరలేదు. ఈసారీ ఏ విధంగానైనా అక్కడ విజయం సాధించాలన్న పట్టుదలతో మాజీ ఎమ్మెల్యే జూలకంటి దుర్గాంబ తనయుడు జూలకంటి బ్రహ్మారెడ్డిని టిడిపి రంగంలోకి దించింది. ఆర్థికంగా జూలకంటి బ్రహ్మారెడ్డి లేక పోయినప్పటికి ఆయనకు నియోజకవర్గంలో ఉన్న ఇమేజ్ కారణంగా జూలకంటిని రంగంలోకి తీసుకొచ్చారు.అదే విధంగా నర్సరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంను జనసేన అడుగుతున్నట్లుగా సమాచారం. అదే విధంగా 2014లో పొత్తులో భాగంగా నర్సరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంను బీజేపి కేటాయించారు. ఇప్పుడు కూడా బీజేపి అడిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ తరుణంలో గత పదేళ్ళుగా పార్టీని నడిపిస్తున్న బిసీ వర్గానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు భౌవిష్యత్తు పరిణామం ఎలా ఉంటుందోనన్న ఆందోళన నర్సరావుపేట టిడిపి నేతలు వ్యక్తం చేస్తున్నారు.

**పెదకూరపాడు అభ్యర్థి మారే అవకాశం:**

2019లో పెదకూరపాడు నుంచి టిడిపి అభ్యర్థిగా కొమ్మాలపాటి శ్రీధర్ పోటీ చేశారు.కమ్మ సామాజిక వర్గం ఓటర్లు అధికంగా ఉన్న ఈ నియోజవకర్గంలో కొమ్మాలపాటి శ్రీధర్కు మంచి పేరు ఉంది. అయితే కొన్ని కారణాల నేపథ్యంలో 2024 ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థిని మార్చాలన్న నిర్ణయాన్ని టిడిపి అధిష్టానం తీసుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా తెనాలి అసెంబ్లీ నియోజకవర్గాన్ని పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించాల్సి వచ్చింది. అక్కడ జనసేన తరుపున ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్చార్జి నాదెండ్ల మనోహర్ పోటీ చేయనున్న నేపథ్యంలో తప్పని సరిగా టిడిపి వదులుకోవాల్సి వచ్చింది.అయితే అక్కడ ఉన్న టిడిపి ఇన్ఛార్జి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కు మరో నియోజకవర్గం కేటాయించాల్సి వస్తుంది.దీంతో ఆయనకు పెదకూరపాడు నియోజకవర్గం ఇవ్వాలని భావిస్తున్నారు. అదే విధంగా భాష్యం ప్రవీణ్కు కూడా ఇదే నియోజకవర్గం ఇవ్వాలని భావిస్తున్న నేపథ్యంలో చివరికి ఎవరికి ఇవ్వనున్నారో నన్న ఆందోళన నెలకొంది.

**నర్సరావుపేట టిడిపి ఎంపి అభ్యర్థిగా కృష్ణదేవరాయలు..?**

నర్సరావేపుట టిడిపి ఎంపి అభ్యర్థిగా లావు కృష్ణదేవరాయలు పేరు ఖరారు అయినట్లుగా సమాచారం.బుధవారం ఢిల్లీలో టిడిపి అధినేత చంద్రబాబును కలిసిన నేపథ్యంలో ఆయన పేరును ఖరారు చేసినట్లుగా భావిస్తున్నారు. వెళ్ళాలని సూచించినట్లు సమాచారం. 2024 ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని పనిచేయాలని చంద్రబాబు సూచించినట్లు తెలస్తోంది. పల్నాడులో ఈ సారి తెలుగుదేశం జెండా ఎగిరే విధంగా అందరు ఐక్యంగా ముందుకు వెళ్ళాలని సూచించినట్లు తెలుస్తోంది.





కామెంట్స్

### పిడుగురాళ్లలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో

# ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాట్లాడిన ముఖ్యమైన

పిడుగురాళ్ళ, మేజర్‌న్యూస్

- పేద కుటుంబానికి చెందిన తనని ఇంతగా ఆదరించిన వారికి జంగా కృతజ్ఞతలు తెలిపారు.
- తన ఆవేదన పంచుకోవటానికే ఆత్మీయ సమావేశం ఏర్పాటు.
- 1999 శాసన సభ్యుడిగాఉన్న రోజు నుండి నియోజకవర్గంలో ప్రజలకు అందుగా ఉన్నాను.

**బడుగు బలహీన వర్గాలకు సేవ చేసా కనుకే ఇంతగా ఎదిగా....**

- 1998లో పార్లమెంట్ ఎన్నికల్లో రోశయ్య సమక్షంలో కాంగ్రెస్ లో చేరడం జరిగింది అని అన్నారు
- నియోజకవర్గంలో బిసి అభ్యర్థి ఉంటే బాగుంటుందని రోశయ్య,జనార్దన్ రెడ్డి సీటు ప్రకటించరు
- ఆరోజు గెలుపు కాంగ్రెస్ పార్టీ, నా యస్సి,యస్టి,బిసీల కృషి
- 1999లో ప్రతిపక్షంలో ఉన్నాము
- దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి మరణం సమయంలో జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని పాదయాత్ర చేసాం:జంగా
- ఆరోజుల్లో జండా పట్టుకున్న సమయంలో నవ్విన వ్యక్తులు ఈరోజు నియోజకవర్గం లోపెత్తనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
- 2014 ఎన్నికల్లో స్వల్ప ఓట్లతో ఓటమి చవిచూసాను కాని ఎక్కడ భయపడలేదు.
- 2017 వరకు కార్యకర్తల కోసం పనిచేసి వారికి అండగా ఉన్న, అనేక కేసులు బరించా
- వైసీపీ కోసం బీసి వర్గాల కోసం రాష్ట్ర మంతటా పాదయాత్ర చేసా
- 2019 ఎన్నికల ముందు MLC ఇస్తానంటే ఎన్నికల్లో చేయనని ఎన్నికల తర్వాత ఇవ్వమన్న వ్యక్తి కాసు మహేష్ రెడ్డి అని ఆరోపించారు
- పిడుగురాళ్ళ బహిరంగ సభలో నియోజకవర్గాన్ని గెలిపించుకుంటామని మాట నిలబెట్టుకున్నామని అన్నారు
- ఎన్నికల అనంతరం నాలుగు సంవత్సరాలు కనీసం ఏ కార్యక్రమానికి పిలవలేదని ఆవేదన వ్యక్తం చేశారు
- అనేక ఇబ్బందులు గురిచేసారని నా దగ్గరకు వచ్చిన వారిని ఇబ్బందులు పెట్టడం చేసారు.
- పార్టీ గెలుపు కోసం పనిచేసిన వారిని పక్కడపెట్టి తన ఆదాయం కోసం, వ్యాపారాల కోసం నడుస్తున్నారు
- గామాలపాడులో ఆసరా కార్యక్రమానికి సర్పంచ్ అయిన తన కుమారుడికి కనీసం సమాచారం ఇవ్వకుండా అవమానించారు.
- 10సంవత్సరాలు ఏ ఒక్క అధికారి నైనా , పోలీసులలైనా కొట్ట మని చెప్పానా నేడు మన పార్టీకి సంబందించిన కౌన్సిలర్ ని పోలీస్ స్టేషన్లో కొట్టించడం ఏమిటి అని ప్రశ్నించారు
- బిసి సామాజిక వర్గం వ్యక్తి పై ఇంతడి దుర్మార్గమా అని అన్నారు.
- నేడు నియోజకవర్గ పరిస్థితి దృష్ట్యా చాలా బాదగా ఉందన్నారు.
- వైసీపీ పెద్దల దృష్టిలో కి తీసుకు వెల్లిన్నా ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.
- రాబోయే రోజుల్లో ప్రజల ఆకాంక్ష తో నా రాజకీయ ప్రస్థానం మొదలైందో ఆ ఆశయాల కోసం ముందు సాగుతానన్నారు.
- నేడు వస్తున్న కథనాలను ఖండించారు.
- నా పోరాటం ఆత్మగౌరవ పోరాటం అన్నారు.
- తెదేపా లో చేరతాడని అనేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు.
- ఈ సమావేశం నా ఆవేదన పంచుకోవటానికి , ఆత్మీయుల సలహాలకోసం అన్నారు.
- భవిష్యత్తు లో తీసుకునే నిర్ణయానికి నా వెన్నంటే ఉంటారని ఆకాంక్షించారు.
- నా నైజం నమ్మిన వ్యక్తులకు మోసం చెయ్యడం కాదని నమ్మితే ప్రాణమైనా ఇస్తాన్ననారు
- వారి లాగా ఏరు దాటేదాకా ఓడ మల్లయ్య ఏరుదాటాక బోడి మల్లయ్య అనడం కాదన్నారు
- ఎవరు భయపడవద్దని మీకు నేను అండగా ఉన్నానన్నారు.
- ఎన్నికల్ల సమయంలో అందరూ వస్తారని తరువాత పట్టించుకోరని కానీ జంగా అలాకాదు ఎప్పుడు ఒకే లాగే ఉంటాడు.
- ఎవరైతే మీకు అండగా ఉంటారో వారికి అండగా ఉండాలన్నారు.

## వైఎస్సార్సీపీలో చేరిన దొడ్లేరు టిడిపి కార్యకర్త



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

పెదకూరపాడు నియోజకవర్గంలో వైఎస్సార్సీపీలో చేరికలు పెరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి నచ్చి.. ఎంతోమంది వైఎస్సార్సీపీలో చేరుతున్నారు. క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త షేక్ గణపవరం సైదా వైఎస్సార్సీపీలో చేరారు. ఎమ్మెల్యే స్వయంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## అప్పి శ్రీనును పరామర్శించిన వెంకటరామిరెడ్డి



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్

మాచర్ల పట్టణానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు దేవసపల్లి శ్రీనివాసరావు (అప్పి శ్రీను) ఇటీవల కాలంలో అనారోగ్యంతో హాస్పిటల్లో వైద్యం చేయించుకొని, ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి గురువారం శ్రీనివాసరావు ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.

### యాత్ర 2 మూవీ వీక్షించిన

## సమన్వయ కర్త మల్లెల రాజేష్ నాయుడు



చిలకలూరిపేట, మేజర్ న్యూస్

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి పాద యాత్ర ఆధారంగా రూపొందిన చిత్రం 'యాత్ర' సినిమాకు సీక్వెల్‌గా తెరకెక్కిన చిత్రం 'యాత్ర 2'ప్రత్యేక ప్రదర్శన చిలకలూరిపేట పట్టణం లోని విజయభాస్కర్ థియేటర్లో గురువారం ఉదయం జరిగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మల్లెల రాజేష్ నాయుడు ప్రత్యేక ప్రదర్శనలో చిత్రాన్ని వీక్షిం చారు. ముందుగా నాయ కులు, కార్యకర్తలు,అభిమా నులతో కలిసి రాజేష్ నాయుడు థియేటర్ వద్ద వైయ స్సార్ విగ్ర హానికి పూలమా లలు వేసి నివాళి అర్పించి. చిత్రా న్ని వీక్షించిన అనంతరం కేకు కట్ చేసి చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజేష్ నాయుడు మాట్లాడుతూ వైఎస్సార్ తనయుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహా న్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెరకెక్కించడం అభి నందనీయమన్నారు. రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర నేపథ్యంలో వచ్చి న యాత్ర–1కు ప్రజలు బ్రహ్మ రథం పట్టారన్నారు. మహానేత మనంద రికీ దూర మయ్యాక రాష్ట్రంలో చోటు చేసుకున్న రాజకీయ పరిణా మాలను యాత్ర–2లో అద్భుతంగా తెరకెక్కించారని చిత్ర బృందాన్ని ప్రశంసించారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే అసలైన రాజకీ యమని సీఎం జగన్ మోహన్ రెడ్డి ముందుకెళ్లారని అదే ఈ సినిమా లో చూపించారన్నారు. చిత్రం ఘన విజయం సాధించాలని ఆకాంక్షిం చారు. పార్టీ శ్రేణులు, అభిమాను లు థియేటర్ వద్ద బాణాసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. పలు వురు పార్టీనాయ కులు కార్యకర్త లు రాజేష్ నాయుడు వెంట ఉన్నారు.

## విశ్వసనీయత లేని వ్యక్తి జగన్ రెడ్డి: అర్తిమల్ల



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

నమ్మిన వారిని సైతం నట్టేట ముంచడం, సొంత ప్రయోజనాల కోసం ఎవరినైనా బలి చేయడం, విశ్వసనీయత లేని ముఖ్యమంత్రి జగన్ నైజమని 60 నెలల పాలనలో ప్రజలకు అర్థమైందని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమల్ల రమేష్ అన్నారు.. పెద్దకూరపాడు మండల పరిధిలోని కన్నెగండ్ల గ్రామంలో గురువారం రాత్రి మన ఇంటికి మన కొమ్మాలపాటి కార్యక్రమం నిర్వహించారు..వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా –జనసేన ఉమ్మడి ప్రణాళికను అమలు చేసి వైకాపాను ఇంటికి పంపించి తీరుతామన్నారు. స్థానిక నేతలతో ఇంటింటికి తిరిగి మహాశక్తి మినీ మేనిఫెస్టో పై గృహస్తులకు అవగాహన కల్పించారు. నేతలు బెల్లంకొండ రాంగోపాల్రావు మద్దినేని సత్యం వడ్లమూడి అప్పారావు మక్కెనసాగరు వెల్లలచెరువు సురేష్ షేక్ ముంతాజ్ గంగినేని లీలావతి నెల్లూరు మల్లికార్జున సరిపూడి శివకృష్ణ ఎస్ కే దిలీప్ పటాన్ సబీర్ ఖాన్ భవన్ రాంబాబు నరసింహారావు నల్లపాటి అన్నమయ్య కన్నెగండ్ల తెలుగుదేశం పార్టీ నాయకులు కోరంపల్లి వెంకటరామయ్య, దండు శ్రీను కొండపల్లి ఆం జనేయులు, మద్దిగుంట శివకోటయ్య గురు ప్రసాద్, జాన్‌లు వున్నారు.

## హెలికాప్టర్ ఎక్కేందుకు పిల్లలకు రాయితీ



నరసరావుపేట, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కొండవీడు ఫె స్ట్–2024 కార్యక్రమంలో హెలికాప్టర్ రైడుకు సంబంధించి 12 సంవత్సరాలలోపు పిల్లలకు ప్రవేశ రుసుములో రాయితీ ఉంటుందని టికెట్టు ధర రూ .4000 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి నేడు వొక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా స్కూలు పిల్లలకు సంబంధించి బస్సులలో లేదా గ్రూపుగా వచ్చే వారికి ప్రవేశ రుసుము ఉండదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# పాఠశాలకు, ఆసుపత్రులకు పార్టీ రంగులు వేసుకునే సీఎంను జగన్‌నే చూస్తున్నా..!:కన్నా




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: సత్తెనపల్లి రూరల్ మండలం, గండ్లూరు గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి, నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని ప్రసంగించారు. బుధవారం రాత్రి జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ముందుగా మహిళలు హారతులతో "కన్నా"కు ఘన స్వాగతం పలికారు. చర్చిలో ప్రార్ధన చేసి, గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచి ఎన్నికల మేనిఫెస్టో గురించి తెలియజేసి "సైకిల్ "గుర్తుకు ఓటెయ్యాలని ఆయన అభ్యర్థించారు. నా40 సంవత్సరాల రాజకీయ చరిత్రలో ప్రభుత్వ పాఠశాలకు, ఆసుపత్రులకు పార్టీ రంగులు వేసుకునే సీఎం "జగన్నే" చూస్తున్నానని, ప్రజలు నొక్కే బటన్ తో ఇక జైలుకు వెళ్తాడని, మెగా డీఎస్సీ పేరుతో దగా చేస్తున్నాడని, దుయ్యబట్టారు. జనం తిరుగుబాటు తుఫానులో వైసీపీ కొట్టుకుపోతుందని, ఇంతవరకు ఏ ప్రభుత్వంలో ఇసుకను బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటూ పేద ప్రజలకు ఇసుకను అందకుండా చేసిన దుర్మార్గుడిగా "జగన్" నిలిచిపోతాడని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ పేరం శకుంతల ఆంజనేయులు, మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ల అమరేశ్వరరావు, గ్రామపార్టీ అధ్యక్షులు నల్లజాల కృష్ణ ప్రసాద్, మాజీ సర్పంచ్ నల్లజాల సత్య నారాయణ, నాయకులు బండారుపల్లి అచ్చయ్య,గొల్లపల్లి నాగుల్ మీరా, నల్లజాల అప్పారావు, మందడపు వినయ్‌కుమార్, గింజుపల్లి సాయి, దుగ్గెంపూడి శేషయ్య, తాత జయప్రకాశ్ నారాయణ, కోమటినేని శ్రీనివాసరావు, జానీబాబు, బత్తుల నాగేశ్వరరావు, దూద్‌కే, కోయ లక్ష్మయ్య, బత్తుల వెంకట స్వామి, ఆతు కూరి నాగేశ్వరావు, ఆళ్ళ సాంబయ్య, దరువురి నాగేశ్వరరావు, వెంకట కోటయ్య, గుంటూరు ఆశీర్వాదం, శనగపూల నరసింహారావు, రావి పాటి నానయ్య, రాంబో బుడే, కాళీ ప్రసాద్, తెలుగుదేశం-జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైయస్సార్ నాలుగో విడత ఆసరా సంబరాలు




ఈపూరు మేజర్‌న్యూస్: మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు వైయస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ముఖ్యఅతిథిగా హాజరై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈపూరు మండల పరిధిలోని 778 గ్రూపు సంఘాల కు గాను 6 కోట్ల 15 లక్షల 76 వేల 87రూపాయల చెక్కును అర్హులైన మహిళలకు అందజేసినందుకు వారికి మహిళల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని, వైయస్సార్ ఆసరా పథకం ద్వారా అక్క చెల్లిమ్మల ఖాతాల్లో నగదును జమచేస్తూ వారి అభ్యున్నతికి దోహదపడుతున్నారని తెలిపారు.అలాగే నవరత్న పథకాల ద్వారా ప్రతి ఒక్క కుటుంబానికి లబ్ధి చేరుకుస్తున్నారని గుర్తుచేశారు. దేశ చరిత్రలోనే రెండు లక్షల యాభై వేల కోట్ల రూపాయలను పథకాల రూపంలో ప్రజలకు అందించిన ఘనత మన ముఖ్యమంత్రిదన్నారు. అలాగే డ్వాక్రా అక్క చెల్లెమ్మలు తీసుకున్న రుణాలను మాఫీచేసి ఆడిన మాట తప్పని ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ నిరూపించుకున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నడూ చూడని అభివృద్ధిని నేడు మనం చూస్తున్నా మని ఆయన అన్నారు. సృష్టికి మూలం ఆడజన్మేనని ప్రతి ఒక్క ఆడవారిలో తల్లినో చెల్లినో చూడాలని అన్నారు. అటువంటి అక్క చెల్లెమ్మలకు క్షీరసాలలతో రుణం తెచ్చుకున్న అదృష్టం ఆదేవుడు నాకు కల్పించాడన్నారు. అందుకే ప్రతి ఒక్క అక్క చెల్లెమ్మకు చేరుసార్లు పంపిణీ చేశానన్నారు. ఇంకొకసారి రాబోయే ఎన్నికల్లో అక్క చెల్లెమ్మలు తమ ఓటును వేసి నన్ను శాసనసభ్యులు గెలిపించాలని, ఓటు వేసి మరోక అవకాశం ఇస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రంగారెడ్డి, మండల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## వ్యాపారాలకు లేబర్ లైసెన్సులు తప్పనిసరి

### అసిస్టెంట్ కమిషనర్ జీ.దనలక్ష్మి

పిడుగురాళ్ల, మేజర్ న్యూస్: వ్యాపారాలకు లేబర్ లైసెన్సులు తప్పనిసరి అని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ జీ.ధన లక్ష్మి పేర్కొన్నారు. పిడుగురాళ్ల పట్టణంలోని కార్మిక శాఖ కార్యాలయంలో పట్టణంలోని వ్యాపారస్తులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ధనలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె వ్యాపారస్తులతో మాట్లాడుతూ వ్యాపారాలు నిర్వహించుకునే వారందరూ తప్పనిసరిగా కార్మిక శాఖ నుంచి లైసెన్సులను పొందాలన్నారు. ప్రతి ఒక్క వ్యాపార సంస్థ తప్పనిసరిగా లేబర్ లైసెన్స్ తీసుకోవాలని, ఫిబ్రవరి నెల 29నాటికి వ్యాపారస్తులందరూ తమ లైసెన్సులను రెన్యువల్, నూతన లైసెన్సులు తీసుకోవాలన్నారు. లేబర్ లైసెన్సులు లేని వ్యాపారసంస్థలపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని కొలి వ్యాపారాలకు సంబంధించిన అసోసియేషన్ నాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ సిమెంట్ ఫ్యాక్టరీ దౌర్జన్యం మూతపడ్డ ఆంజనేయస్వామి దేవాలయం

## ఫ్యాక్టరీ గేటు ఎదుట ఇనుపరాజు పల్లి గ్రామస్తులు ధర్నా



కారంపూడి, మేజర్‌న్యూస్ శ్రీ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల కారంపూడి మండలం ఇనుపరాజు పల్లి గ్రామంలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం మూతపడిందని గ్రామస్తులు ఫ్యాక్టరీ గేటు ముందు బైఠాయించారు. ఫ్యాక్టరీ దగ్గరలోని స్వామివారి దేవస్థానం సంబంధించిన సుమారు ఆరు ఎకరాల భూమిని ఉందని దానిని ఫ్యాక్టరీ యాజమాన్యం కౌలుకు తీసుకోకుండా మరియు కొనుగోలు చేయకుండా నిర్వీర్యం చేసిందని గ్రామస్తులు ఆరోపించారు గతంలో గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఆ భూమికి వేలంపాట నిర్వహించి వచ్చే సొమ్ముతో స్వామివారి దూప దీప నైవేద్యాలు పెట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం ఫ్యాక్టరీ చుట్టుపక్కల దుమ్ముదులి ఉండటం అడ్డదిడ్డంగా దారులు ఏర్పాటు చేయటంతో ఆ భూమిని ఎవరు కౌలుకు తీసుకోవడానికి ముందుకు రావడం లేదని దీంతో స్వామివారి దీపధూప నైవేద్యాలకు డబ్బులు లేక పూజారికి సైతం జీతాలు ఇవ్వలేకపోవడంతో గుడి మూసివేయడం జరిగిందన్నారు ఫ్యాక్టరీ యాజమాన్యానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకున్న దాఖలా లేవని ఇప్పటికైనా ఫ్యాక్టరీ యజమాన్యం కలగజేసుకొని స్వామివారి గుడికి అయ్యే ఖర్చును భరించి స్వామివారి దేవస్థానంను తెరిపించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## ఓట్ ఫర్ ఓపిఎస్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



దాచేపల్లి మేజర్‌న్యూస్ రాష్ట్ర యుటిఎఫ్‌శాఖ పిలుపుమేరకు దాచేపల్లి యుటిఎఫ్ కార్యాలయంలో గురువారం ఓట్ ఫర్ ఒపీస్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. హ్యాపీ బర్డే రానున్న ఎన్నికల్లో సిపిఎస్‌ని రద్దుచేసి పాత ఫంక్షన్ విధానాన్ని ఎవరైతే అమలు చేస్తారో వారికి ఉపాధ్యాయులు ఓటు వేస్తారని తెలిపారు. ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీలు పాత పెన్షన్ అమలు దిశగా ఆలోచించాలని కోరారు. జిల్లా కార్యదర్శి వీ నాగేశ్వరరావు, యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు ఎన్.యేసయ్య, మండల అధ్యక్షులు పి రాజారావు, అదనపు కార్యదర్శి ఎల్ వాసుదేవరావు, సీనియర్ నాయకులు జి శాంతారావు చాన్‌భాష, మోజస్ సుధాకర్ రెడ్డి ఏడుకొండలు, సిపిఎస్ కమిటీ అధ్యక్షులు కొండలు సాగర్ బాబు వెంకటేశ్వరరావు, వేణుగోపాల్ రమేష్‌లు పాల్గొన్నారు.

## ఆటో తగులబెట్టిన కేసులో వ్యక్తి అరెస్ట్



దాచేపల్లి మేజర్‌న్యూస్ ఈ నెల 2వతేది అర్ధరాత్రి సమయంలో కేసాను పల్లికి చెందిన షేక్ రఫీ అనే వ్యక్తి యొక్క ఆటోను, ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తగులబెట్టగా, విచారణ చేపట్టిన దాచేపల్లి సిఐ ఏ సురేంద్రబాబు, ఈ రోజున కేసాను పల్లి గ్రామానికి చెందిన సురేష్‌ను అరెస్ట్ చేశారు. వీరి మధ్య దాచేపల్లి పట్టణానికి చెందిన ఒక మహిళతో వున్నా వివాహేతర సంబంధం వలన, రఫీ యొక్క ఆటోను తగులబెట్టినట్లుగా ప్రాథమిక విచారణలో తేలింది. దీనిని కొన్ని మీడియా వారు ఉద్దేశపూర్వకంగానే రాజకీయ రంగు పూసి, వైస్సార్సీపీ కి సంబందించిన వ్యక్తులు, టీడీపీ వారి యొక్క ఆటోను తగులబెట్టిట్లుగా వార్తలు ప్రచురించారు. ఇది వాస్తవానికి పూర్తి విరుద్ధం. ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా కాకుండా, వాస్తవాలను ప్రజలకు చేరవేసే విధంగా మీడియా పనిచేయాలని, వాస్తవలు తెలుసుకోకుండా అసత్య వార్తలు ప్రచురించటం సబబు కాదని, దీనివల్ల లా అండ్ ఆర్డర్ సమస్య కూడా తలేత్తే అవకాశం ఉంటుందన్నారు. వాస్తవాలు తెలుసుకొని వార్తలు ప్రచురించాలని ఈ సందర్భంగా సిఐ సురేంద్రబాబు మీడియా ప్రతినిధులకు సూచించారు.

## హక్కుల కోసం పోరాడితే అక్రమ అరెస్టులు

పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్



ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం చలో విజయవాడ కార్యక్రమం సందర్భంగా పిడుగురాళ్ల పట్టణంలో సి.ఐ.టి.యు, ఆశ వర్కర్ల కార్యకర్తలను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేయడం హేయమని, ఇలాంటి చర్యలు వలన ప్రభుత్వం ఉద్యమాల్ని ఆపలేరని, సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సి.ఐ.టి.యు మండల కార్యదర్శి తెలగపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాంట్రాక్టర్ కార్మికులందరినీ, పర్మినెంట్ చేస్తామని ,ఉద్యోగ భద్రత కల్పిస్తామని, హామీ ఇచ్చి నేడు మాట తప్పారని విమర్శించారు. హక్కుల కోసం పోరాడితే అక్రమ అరెస్టులు చేయడం ఏమిటి అని ఆయన మండిపడ్డారు. వెంటనే ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు టి.అక్కమ్మ, తెలకపల్లి శ్రీను ఉన్నారు.

## వితంతువులకు నిత్యవసర వస్తువులు పంపిణీ



వినుకొండ, మేజర్‌న్యూస్

పట్టణం లోని ఏనుగుపాలెం రోడ్డు మిర్చి యార్డ్ ఎదురు చైతన్య నగర్ నందు వినుకొండ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో పేద వితంతువులకు నిత్యవసర వస్తువులు పంపిణీ కార్యక్రమాన్ని సొసైటీ సీఈవో ఎండి రాజు చేతుల మీదగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గం లోని పలు గ్రామాల నందు పేదలకు వితంతు వులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నామని అలానే త్వరలో హాస్పిటల్స్ నందు మెడికల్ కిడ్స్ , ప్రసవ మహిళలకు మెడికల్ కిడ్స్ అలా నే పేద విద్యార్థులకు నోట్ బుక్స్ మెటీరియల్స్ అందజేయడం జరుగు తుందని ఆయన అన్నారు . కార్యక్రమానికి వినుకొండ చర్చి అఫ్ క్రిస్ట్ సభ్యులు ట్రెజరర్ ఎం రమేష్ బాబు సెక్రటరీ ఎం ప్రవళిక సభ్యులు ఎన్ బ్రహ్మయ్య టి వెంకటకృష్ణ జి కిరణ్ మరియు జంగా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాసు కోసం లోకల్ పవన్ రెడ్డి యూత్



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్

యాత్ర 2 విడుదలైన సందర్భంగా ఈరోజు వైసీపీ యువ నాయకులు గొట్టిముక్కల పవన్ రెడ్డి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఉదయం బెనిఫిట్ షో ను సినిమా హాలులో ప్రేక్షకులకు ఉచితంగా ప్రదర్శించారు. లోకల్ యూత్ పవన్ రెడ్డి 100 బైకులతో పట్టణంలో ప్రధాన రహదారుల్లో టపాసులు కాలుస్తూ జై జగన్, జై జై కాసు అంటూ నినాదాలు చేస్తూ ఆనందోత్సహాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాత్ర 2 సినిమా బాగుందని ఊహ జనితాలు లేకుండా, నిజానికి దగ్గరగా ఉందని సినిమా నిర్మాత,దర్శకులకు, డిస్టిబూటర్లకు అభినందనలు తెలిపారు.రాబోయే ఎన్నికల్లో ఈ సినిమా ప్రభావం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వీరభద్రుని రామిరెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి ,మాబు,కళ్యాణ్, సిరి ప్రతాపరెడ్డి, చౌదరి రెడ్డి,రామారావు, చంద్రారెడ్డి,రంజిత్, పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ పై గోడ ప్రతులు ఆవిష్కరణ



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

మండల పరిధిలోని 20 గ్రామాలలో 01 నుంచి 19 పిల్లలకు ఆల్బెండజోల్ నులిపురుగుల నివారణ మాత్రలు వేసి నులిపురుగులను నివారిద్దామని ఎంఈఓ ఏకుల ప్రసాదరావు ఎంఈఓ 2 సత్యనారాయణ అన్నారు. గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆల్బెండజోల్ మాత్రలపై హెచ్ఎం లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మండల పరిధిలో20 గ్రామాలలో ప్రభుత్వ , ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు ఈనెల 9వ తేదీన కచ్చితంగా ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని అన్నారు. ముందుగా తల్లిదండ్రులకు ఆల్బెండజోల్ మాత్రల ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని సూచించారు. మొత్తం 46 పాఠశాలల్లో 5300 మంది విద్యార్థులకు నూరు శాతం ఆల్బెండజోల్ మాత్రను వేయడం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. మెడికల్ ఆఫీసర్ రవి మాట్లాడుతూ ఆల్బెండజోల్ మాత్రలు వేయడం వలన హానికరం ఉండదన్నారు .ప్రతి ఆరు నెలలకు ఒకసారి పిల్లలకు మాత్రలు వేయడం వల్ల నులిపురుగులను పూర్తిస్థాయిలో నివారించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ దిలీప్ కుమార్ శ్రీనివాసరావు రవికుమార్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని గోడపత్రులను ఆవిష్కరించారు.

# నీళ్ల ట్యాంకర్లు ఏర్పాటు చేసిన సర్పంచ్ మున్నా చంద్రశేఖర్ నాయుడు

రెంటచింతల, మేజర్‌న్యూస్

మండల కేంద్రమైన గోలి గ్రామం లోని ఎస్సీ కాలనీలో మంచి నీటి సమస్య తో అల్లాడుతున్న గ్రామస్తులు ప్రజలు తమ సమస్యను సర్పంచ్ మున్నా చంద్రశేఖర్ నాయుడు దృష్టికి తీసుకు వెళలారు. తక్షణమే స్పందించిన సర్పంచ్ చంద్ర శేఖర్ నాయుడు ప్రజల కు ఎటువంటి సమస్య లేకుండా తక్షణమే బోరు ఏర్పాటు చేయాలని అన్నారు. నీటి ఎద్దడితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎండాకాలం వచ్చిందంటే నీటి ఎద్దడి వెంటాడుతూనే ఉంది. తాగునీటికోసం ప్రజలు ఇబ్బందులు పడకూడదని మీ సమస్యల



ను మా దృష్టికి దృష్టికి తీసుకువచ్చి వాటిని వెంటనే పరిష్కారం చేయడం జరుగుతుం దన్నారు. ప్రజల దాహార్తి తీర్చేందుకు ఎండాకాలం వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేయడం జరిగింది. అన్నారు . ఈ కార్యక్రమంలో అల్లం వాసు,త్రిపురా నాగేశ్వరావు,పురంశెట్టి సత్యనారాయణ ,దేవళ్ళ ప్రసాద్ ఉప సర్పచ్ ,తొడిచర్ల బాబు,విద్యా కమిటీ చైర్మన్ వడితే చందు నాయక్ ,వైస్ చైర్మన్ తుడిచర్ల దేవి భర్త బిచ్చం కాలంగి శ్రీనివాస రావు, పొట్లూరి మునయ్య మాజీ ఉప సర్పంచ్ మూడ వతు పర్శనాయక్ ,తొడిచర్ల దిబ్బయ్య ,తొడిచర్ల యోహాను మాజీ సర్పంచ్ గాలి అంజి మాజీ సర్పంచ్ ,వేముల బాబు,పిట్ల బాజి పిట్ల శ్రీను, గంగవరపు ఆదాం తొడిచర్ల ఏసోబు చట్ట మల్లి కార్జున, గురవయ్య, బండి వెంకటేశ్వర్లు ,పెద్దరపు లక్ష్మయ్య గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నాగమ్మ కుటుంబానికి వైఎస్ఆర్సీపీ నాయకులు ఆర్థిక సాయం

పెదకూరపాడు, మేజర్‌న్యూస్

మండల పరిధిలోని లగడపాడు గ్రామానికి చెందిన వైసీపీ నాయకురాలు మల్లేపల్లి నాగమ్మ అనారోగ్యముతో గురువారం మృతిచెందగా విషయం తెలుసుకున్న స్థానిక వైసీపీ నాయకులు బత్తుల కోటేశ్వరరావు నాగమ్మ కుటుంబ సభ్యులకి ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు సూచనల మేరకు మట్టి ఖర్చులకు 5000 రూపాయలు నగదును నాగమ్మ కుటుంబ సభ్యులకు అందించినట్లు కోటేశ్వరావు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఈనాటి వైకాపా ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం నుంచి వచ్చే



పథకాలు కాకుండా వైసిపి కుటుంబంలో ఆర్థికంగా ఉన్నవారిని ఆదుకునే విధంగా ఎమ్మెల్యే శంకర్ రావు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ అల్లాబక్షి మస్తాన్వలి ఎంపీటీసీ షేక్ అసిన్ బుడే ఖాదర్ వైసీపీ యువ నాయకులు బి రాజేంద్ర బాబు తదితరులు పాల్గొని నగదును అందించారు.

## వైసిపి హయంలో తీసుకొచ్చిన ప్రతి స్కీము ఓ స్కాం లా మారింది

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి రూరల్ మండలంలో రామకృష్ణాపురం, మురళీనగర్లో ఎన్నికల ప్రచారాన్ని మాజీ మం త్రివర్యులు కన్నా లక్ష్మీనారాయణ నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముందుగా మహిళలు హారతులతో ఘన స్వాగతం పలికారు. విగ్నేశ్వరుని ఆలయంలో పూజ అనంతరం కన్నా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచి, ఎన్నికల మేనిఫెస్టో గురించి తెలియజేసి, తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. గ్రామంలోని కొన్ని సమస్యలు మహిళలు వివరించారు మంచినీటి సదుపాయం లేదని రోడ్లు సరిగా లేవని స్థానికులు లక్ష్మీనారా యణ దృష్టికి తీసుకువచ్చారు. తెలుగుదేశం- జనసేన ప్రభుత్వం వచ్చిన తర్వాత రోడ్లు, మంచి నీటి సదుపాయం కల్పిస్తానని హామీ ఇచ్చారు. వైసిపి హయంలో తీసుకొచ్చిన ప్రతి స్కీము ఓ స్కాం లాగా మారిందని, వైసీపీ హయాంలో ధరల పెంపు పన్నుల భారం ఉందని అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మార్చడని దళిత మైనారిటీ సోదరులను మోసం



చేస్తున్నాడని, నా 40 సంవత్సరాల రాజకీయ చరిత్రలో రాజకీయం అంటే అధికారం చెలాయించడం కాదు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ల అమరేశ్వర రావు, నలబోతుల శ్రీనివాసరావు, మక్కిన మోహన్ కృష్ణ, ఎర్ర రత్తయ్య, సొంటినేని బాబు, నాగేంద్ర రాజేష్, చిన్న మల్లయ్య, మహిళా నాయకురాలు యెల్లినేడి లక్ష్మీ తులసి, గొర్రెపాటి సుశీల, సంగేపు సీత, అల్లూరి ఆండాలు, గురజాల నాగమల్లేశ్వర రావు, నెల్లూరి అహల్యరాణి, దూదేకుల హుస్సేన్ బి, బండారుపల్లి సంధ్య, నల్లమోతు అవంతి, జనసేన నాయకులు రాడ్ల శ్రీను, సిరిగిరి మణికంఠ, కోటపాటి నరేంద్ర, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీపీఎం పార్టీకి కె బి ప్రసాదు సేవలు ఆదర్శనీయం

మాచర్ల టౌన్, మేజర్ న్యూస్

మాచర్ల పట్టణంలోని పిడబ్ల్యూడ్ కాలనీ సమీపంలో ఉన్న 3 సెంట్లు స్థలం, దానిలో నిర్మించిన గదిని సిపిఎం పార్టీకి విరాళంగా కెబి ప్రసాదు ఇవ్వటం ఎంతో హర్షణీయమని, ఆదర్శనీయమని సిపిఎం పల్నాడు జిల్లా కార్య దర్శి గుంటూరు విజయ్ కుమార్ అన్నారు. పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కె బాబు ప్రసాదు ఈ ప్రాంత ప్రజలకు ఎంతో సుపరిచితమైన వ్యక్తి అని, ఎన్నో ప్రజా ఉద్యమాలు, కార్మిక ఉద్యమాలకు సారథ్యం వహించి పేద, బడుగు, బలహీన వర్గాలకు మూడున్నర దశాబ్దల పాటు సేవలు అందించినారని తెలిపారు. ప్రస్తుతం బాబుప్రసాదు తెనాలి ప్రాంతంలో సిపిఎం, సిఐటియు ప్రజా సంఘాల ద్వారా తన సేవలు అందిస్తున్నట్లు వివరించారు. ఈ ప్రాంతంలో సిమెంట్ ఫ్యాక్టరీలో ఉద్యోగం కోసం వచ్చిన బాబుప్రసాదు, సాధారణ ఉద్యోగిగా పనిచేస్తూ కార్మిక చట్టాలపై అవగాహన



పెంచుకుని సిపిఎం నేతగా, సిఐటియు నాయకుడిగా అతను చేసిన కృషి ఎందరికో మార్గదర్శకమన్నారు. కార్మిక ఉద్యమాలు జరిగే క్రమంలో కార్మికులు తమ సమస్యలపై కూర్చోని మాట్లాడుకునేందుకు ఒక వేదిక అవసరమని భావించి ప్రావిడెంట్ ఫండ్ లోన్ తీసుకుని పిడబ్ల్యూడి కాలనీలో 1990లో 3 సెంట్లు స్థలాన్ని కొనటం జరిగిం దన్నారు. దానిలో సొంత డబ్బులతో ఒక గదిని నిర్మించి సిఐటి యు, సిపిఎం కార్యక్రమాలకు కేంద్ర బిందువుగా ఈ కార్యాలయం ఇప్పటికి పనిచేస్తుందన్నారు. ఆయన ఉద్యమాల వారసులుగా పెరిగిన నాయ కులు ఇప్పుడు ఈ కార్యాలయం ద్వారా ఉద్యమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



నూజెండ్ల, మేజర్‌న్యూస్

మండలంలోని ములకలూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గంగినేని ఫౌండేషన్ వ్యవస్థాపకులు గంగినేని రాఘవరావుపదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ ఉచితంగా అంద చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా DLDA చైర్మన్ మరియు మాజీ ఎంపీపీ లగడపాటి వెంకట్రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వై.వెంకట్రావు, క్లస్టర్ ఇంచార్జ్ ఎస్.బ్రహ్మయ్య, మాజీ ఎంపీటీసీ ఏసు, వై., ఆంజనేయులు, కె, శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానో పా ధ్యాయుడు ఆర్.రంగారావు, జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొత్త కిరణ్ బర్తడే వేడుకలు



నరసరావుపేట మేజర్ న్యూస్

పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్షులు జీవి. ఆంజనేయులు, నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి చదలవాడ అరవింద్ బాబు పాల్గొని భారీ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్, నాయకులు జగ్గారావు, గొట్టిపాటి జనార్ధన్ బాబు, మన్నాన్ షరీఫ్, సాతులూరి కుమార్, రఫీ, జీపి. కుమార్, కొండలు, మాబు, క్రాంతి, కొట్టా విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతను పాటించాలి: ఎస్సై రాజశేఖర్

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్

రహదారిపై వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరు రహదారి భద్రతలను పాటించాలని మాచర్ల రూరల్ ఎస్సై రాజశేఖర్ పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా ఎస్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో మాచర్ల పట్టణ శివారు రాయవరం జంక్షన్ లో రహదారిపై వెళ్లేవారికి భద్రతపై అవగాహన కల్పించి, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు రహదారిపై వెళ్లేటప్పుడు తమ భద్రతను దృష్టిలో పెట్టుకొని ప్రయాణం సాగించాలని, ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించాలని అన్నారు. స్టేషన్ సిబ్బంది ఉన్నారు.



# ఆంధ్రుల చరిత్ర శాతవాహనులు

# ప్రాక్టీస్ ప్రశ్నలు

(గత వారం తరువాయి.... )

51. శాతవాహనుల చేత నిర్మితమైన అజంతాలోని 9, 10 గుహలు సుమారుగా ఏ కాలం నాటివి?
 ఎ) క్రీస్తుశకం రెండో శతాబ్దం
 బి) క్రీస్తు పూర్వం రెండో శతాబ్దం
 సి) క్రీస్తుపూర్వం ఒకటో శతాబ్దం
 డి) క్రీస్తుశకం ఒకటో శతాబ్దం

52. శాతవాహనుల వాస్తు శిల్ప నిర్మాణాలలో ఇది లేదు?
 ఎ) గుడి మల్లం శివలింగం బి) అజంతా శిల్పాలు
 సి) పీతల్‌కోరా శిల్పాలు డి) గుంటుపల్లి ఆరామాలు

53. భారతీయ రుతుపవనాల తీరు తెన్నులను తెలిపి రోమ్‌కి భారత్‌కి మధ్య సముద్ర వ్యాపారాన్ని రెట్టింపు చేసినది?
 ఎ) పెరిప్లస్ బి) టూలమి
 సి) హిప్పోలస్ డి) స్ట్రాబో

54. శాతవాహనుల కాలంలో అక్ష పటలిక శాఖ ప్రధానోద్దేశం?
 ఎ) రాజుకి రహస్యాలు చేరవేయడం
 బి) రికార్డులు భద్రపరచడం
 సి) క్రీడలు నిర్వహించడం
 డి) గ్రామ పాలన పర్యవేక్షణ

55. కనిష్కుడి కాలంలో ప్రారంభమైన గాంధారకళ, ఏ ప్రాంతం మీదుగా అమరావతికి చేరి అది అమరావతి కళ అయింది?
 ఎ) ఎల్లోరా బి) ఉజ్జయిని
 సి) అజంతా డి) సిత్తన్‌వాసల్

56. శాతవాహనుల కాలంలో 'కారుకర' అనగా?
 ఎ) ఇదొక బిరుదు బి) ఇదొక పన్ను
 సి) ఇదొక నాణెం డి) ఇదొక సైన్యం

57. క్రింది వానిలో భిన్నమైన దానిని గుర్తించండి
 ఎ) తార బి) ఏణ్ సి) కర డి) కార్షాపణ

58. ఈ క్రింది వానిలో సరైనది కాదు?
 ఎ) స్ట్రాబో ఒక రోమ్ చరిత్రకారుడు
 బి) ప్లిని నేచురల్ హిస్టరి రాసెను
 సి) టాలమి ఎగైడ్‌టు జాగ్రఫి రాసెను
 డి) రోమన్ నాణేలు కొండాపూర్‌లో లభించాయి

59. టాలమి పేర్కొన్న ప్రాచీన ఆంధ్రా రేవు పట్టణాలలో 'ఎ ఫిటేరియన్' దేనిని సూచిస్తుంది?
 ఎ) ఘంటసాల బి) అవనిగడ్డ
 సి) కోరంగి డి) నర్సాపురం

60. శాతవాహనులు ఉపయోగించిన ఆభరణాలు ఇక్కడ లభించలేదు?
 ఎ) అమరావతి బి) నాగార్జున కొండ
 సి) రామిరెడ్డి పల్లె డి) కోటిలింగాల

61. శాతవాహనుల కాలంనాటి 'సమయుధర్మం' అనగా?
 ఎ) అదో పుస్తకం బి) అదో సామాజిక ధర్మం
 సి) అదో సైనిక నియమం డి) అదో రాజు తీర్పు

62. నాగార్జున కొండ వద్ద పారావతా విహారాన్ని నాగర్జునా చార్యుడికి నిర్మించి ఇచ్చినది?
 ఎ) మూడో పులోమావి బి) రెండో పులోమావి
 సి) వాశిష్టీపుత్ర పులోమావి డి) యజ్ఞశ్రీ శాతకర్ణి

63. శాతవాహనుల కాలంనాటి సామాజిక, ఆర్థిక, మత పరిస్థితుల నేపథ్యంలో ఈ క్రింది వానిలో సరైనది కాని దానిని గుర్తించండి?
 ఎ) శాతవాహన రాజులు హిందుమతాన్ని అనుసరించినా, వారి రాణులలో కొందరు మాత్రం బౌద్ధాన్ని పోషించారు.
 బి) చతుర్వర్ణ వ్యవస్థ అమలులో ఉంది
 సి) స్త్రీలు తక్కువగా చూడబడినారు
 డి) నాడు నౌకా వాణిజ్యం అభివృద్ధి దశలో ఉంది

64. శాతవాహన సామాజిక వ్యవస్థకు చెందిన సరైనది?
 ఎ) వితంతు వివాహాలు లేవు బి) బహుభార్యత్వం లేదు
 సి) సతీసహగమనం లేదు డి) వేశ్యావ్యవస్థ లేదు









65. శ్రీలంక బౌద్ధ రాజు దుప్పి గామణి వద్దకు బౌద్ధ బిక్షువుల బృందాన్ని పంపినది?
 ఎ) రెండో శాతకర్ణి బి) మొదటి శాతకర్ణి
 సి) గౌతమిపుత్ర శాతకర్ణి డి) మొదటి కృష్ణుడు

66. తన రాజ్యంలో నివసించే బౌద్ధ బిక్షువుల సంక్షేమం కోసం ధర్మ మహామాత్రులను నియమించినది?
 ఎ) మొదటి కృష్ణుడు
 బి) శ్రీముఖుడు సి) రెండో శాతకర్ణి
 డి) యజ్ఞ శ్రీశాతకర్ణి

67. ఎక్కువ కాలం అంటే సుమారు 56 సంవత్సరాలు శాతవాహన రాజ్యాన్ని పాలించినది?
 ఎ) గౌతమిపుత్ర శాతకర్ణి బి) యజ్ఞ శ్రీ శాతకర్ణి
 సి) మొదటి శాతకర్ణి డి) రెండో శాతకర్ణి

68. దేశీభాషను ప్రస్తావించిన శాతవాహనుల గ్రంథం?
 ఎ) లీలావతి పరిణయం బి) బృహత్కథ
 సి) గాధాసప్తశతి డి) కామసూత్రాలు వాత్సాయన

69. తన రాజ్యంలో నివసించే బౌద్ధ బిక్షువుల సంక్షేమం కోసం ధర్మ మహామాత్రులను నియమించినది?
 ఎ) మొదటి కృష్ణుడు
 బి) శ్రీముఖుడు సి) రెండో శాతకర్ణి
 డి) యజ్ఞ శ్రీశాతకర్ణి

70. పటిష్టమైన నౌకాదళాన్ని ఏర్పాటు చేసిన శాతవాహన రాజు?
 ఎ) గౌతమిపుత్ర శాతకర్ణి బి) యజ్ఞశ్రీ శాతకర్ణి
 సి) మూడోపులోమావి డి) మొదటి శాతకర్ణి

**జవాబులు :**

51) బి 52) డి 53) సి 54) బి 55) సి 56) బి 57) సి 58) 1 59) సి 60) డి 61) బి 62) డి 63) సి 64) ఎ 65) బి 66)ఎ 67) డి 68) సి 69) ఎ 70) బి

KGH ACADEMY HYDERABAD

# APPSC, TSPSC Group Exams Special

# భారతీయ సమాజం

1. ఈ క్రింది వాటిలో ఏది కుటుంబ వర్గీకరణకు మూలాధారం కాదు?
 ఎ. వారసత్వం బి. నిర్మితి
 సి. నివాసము డి. మతము

2. రిలీజియన్ & సొసైటీ అమాంగ్ ద కూర్గ్ ్స ఆఫ్ సౌత్ ఇండియా అనే గ్రంథ రచయిత?
 ఎ. జి.ఎస్. ఘర్యే బి. యోగేంద్ర సింగ్
 సి. యస్.పి. దూబే డి. ఎమ్.ఎన్. శ్రీనివాస్

3. ఒకే కులంలోనే జరిగే వివాహాన్ని ఏ విధంగా పిలుస్తారు?
 ఎ. అంతర్వివాహము బి. బహిర్వివాహము
 సి. అధిమాన్యతా వివాహము
 డి. సంప్రదాయ వివాహము

4. దేవరన్యాయ వివాహం అనగా
 ఎ. మేనబిడ్డల మధ్య జరిగే వివాహం
 బి. సోదరి కూతురితో జరిగే వివాహం
 సి. సోదరుని కూతురితో జరిగే వివాహం
 డి. చనిపోయిన తనభర్త యొక్క సోదరునితో జరిగే వివాహం

5. వయోవృద్ధులను గురించి మరియు వారి యొక్క సమస్యలను గురించి అధ్యయనం చేయడాన్ని ఏ విధంగా వ్యవహరిస్తారు?
 ఎ. ఫిజియాలజి బి. జెరంటాలజి
 సి. సోషియో బయాలజి
 డి. సోషియో జెనిటిక్స్

6. బహుభర్తృత్వము అనేది ఏ రకమైన వివాహము?
 ఎ. ఒక స్త్రీ చాలామంది పురుషులను వివాహమాడడం
 బి. ఒక స్త్రీ ఒక వ్యక్తినే భర్తగా కలిగియుండడం
 సి. ఒక స్త్రీ ఒక వ్యక్తిని మరియు అతని సోదరున్ని వివాహమాడడం
 డి. ఒక స్త్రీ ఒక పురుషునితో తాత్కాలికంగా జీవనాన్ని గడపడం.

7. కొత్తగా వివాహం అయిన దంపతులు వివాహానంతరం భార్యయొక్క కుటుంబంతో నివ సించవలె ననే పద్ధతిని ఏ విధంగా పిలుస్తారు?
 ఎ. నూత్న స్థానిక నివాస పద్ధతి
 బి. మాతృ స్థానిక నివాస పద్ధతి
 సి. పితృ స్థానిక నివాస పద్ధతి
 డి. మాతుల స్థానిక నివాస పద్ధతి

8. భారతదేశంలో కులాంతర వివాహాలు జరుపుకోవడానికి సమ్మతినిచ్చే శాసన సంబంధమైన నిబంధనలు మొట్టమొదట ఏ చట్టం ద్వారా కల్పించబడినాయి?
 ఎ. హిందూ వివాహ చట్టం, 1956
 బి. విశేష వివాహ చట్టం, 1872
 సి. హిందూ కోడ్ బిల్, 1956
 డి. పైవన్నియును

9. ఈ క్రింది వానిలో కులవ్యవస్థ యొక్క ప్రధానలక్షణం కానిది ఏది?
 ఎ. అంతర్వివాహము
 బి. క్రమానుగత శ్రేణి
 సి. సాంఘిక గతిశీలత
 డి. కుల పంచాయితీ

10. గోత్రం అనగా
 ఎ. ఏక వంశానుక్రమ బంధు సమూహం
 బి. ద్విపార్శ్వ వంశానుక్రమ బంధు సమూహం
 సి. బహు పార్శ్వ వంశానుక్రమ బంధు సమూహం
 డి. పై వాటిలో ఏదియునూ కాదు.

11. భారతదేశంలోని నాలుగు సాంస్కృతిక మండ లాలలో గల బంధుత్వ వ్యవస్థాపనలను గురించి తులనాత్మక విశ్లేషణ జరిపిన సమాజ శాస్త్రవేత్త?
 ఎ. డేవిడ్ జి. మాండెల్‌బాయ్
 బి. ఐ.పి. దేసాయి
 సి. జి.ఎస్. ఘుర్యే డి. ఐరావతి కార్వే

12. ప్రతిలోమ వివాహం అనగా వీరి మధ్య జరిగే వివాహం
 ఎ. ఉన్నత కులానికి చెందిన ఒక పురుషుడు మరియు నిమ్న కులానికి చెందిన ఒక స్త్రీ
 బి. ఉన్నత కులానికి చెందిన స్త్రీ మరియు పురుషుడు
 సి. ఉన్నత కులానికి చెందిన ఒక స్త్రీ మరియు నిమ్న కులానికి చెందిన ఒక పురుషుడు
 డి. విభిన్న ప్రాంతాలకు చెందిన ప్రజలు

13. కింది ఎవరి ఒక అధ్యయనంలో రాంపుర అనే గ్రామము పేరు ఉన్నది?
 ఎ. ఎస్.సి. దూబే
 బి. మిల్టన్ సింగర్ సి. ఎమ్.ఎస్.ఎ. రావ్
 డి. ఎమ్.ఎన్. శ్రీనివాస్

14. భారతదేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విఘటితం కావడానికి గల ప్రధాన కారణం ఏది?
 ఎ. పారిశ్రామికీకరణ మరియు నగరీకరణ
 బి. సాంఘిక శాసనాలు
 సి. స్త్రీ విద్య డి. స్త్రీ స్వాతంత్ర్యము

15. జజ్‌మని వ్యవస్థ అనేది ఒక
 ఎ. రాజకీయ వ్యవస్థ బి. ఆర్థిక వ్యవస్థ
 సి. సామాజిక సాంస్కృతిక వ్యవస్థ
 డి. పైవన్నీయు

16. ఈ క్రింది వాటిలో భారత రాజ్యాంగపు ఈ ప్రకరణ ప్రకారం అస్పృశ్యతను నిషేధించడం జరిగింది?
 ఎ. ప్రకరణ 14 బి. ప్రకరణ 15
 సి. ప్రకరణ 16 డి. ప్రకరణ 17

17. ప్రబల కులం అనే పదాన్ని దేనిని గురించి వివరించడానికి ఉపయోగించడం జరిగింది?
 ఎ. గ్రామీణ భారతదేశంలో సామాజిక స్తరీకరణ
 బి. భారతదేశంలో నగర సమస్యలు
 సి. గిరిజన జీవన విధానం
 డి. గ్రామీణ మరియు నగర జీవన విధానము

18. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర అనే క్రమాన్ని ఉపయోగించి సామాజిక స్తరీకరణాన్ని వర్ణించడాన్ని ఏ విధంగా అంటారు?
 ఎ. కులవ్యవస్థ బి. సరవర్గ వ్యవస్థ
 సి. వర్ణ వ్యవస్థ డి. మత వ్యవస్థ

**జవాబులు :**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1)డి | 2)డి | 3)ఎ | 4) డి | 5) బి | 6)ఎ |
| 7)బి | 8)బి | 9)సి | 10)ఎ | 11)సి | 12)సి |
| 13)ఎ | 14)ఎ | 15)డి | 16)డి | 17)ఎ | 18)సి |

Pradeep Kumar

# సమగ్ర శిక్ష అభియాన్ ఇండస్ట్రియల్ విజిట్




పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్

మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సమగ్ర శిక్ష అభియాన్ వారి సహకారంతో ఇండస్ట్రియల్ విజిట్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో ఒకేషనల్ కోర్స్ ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్వేర్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం హెచ్ఎం ఎల్ ధనలక్ష్మి ఆధ్వర్యంలో 132 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్తు పై ప్రతి ఒక్క విద్యార్థికి అవగాహన ఉండడం అవసరమని ప్రధానోపాధ్యాయురాలు ఎల్ ధనలక్ష్మి అన్నారు. విద్యార్థులు ఒకేషనల్ కోర్స్ నందు ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్వేర్ ట్రేడ్ శిక్షణలో భాగంగా 132 కెవి కొండమోడులో విద్యుత్ సబ్ స్టేషన్ సందర్శించారు. దీనిలో భాగంగా విద్యుత్ శక్తి ప్రసారం, పంపిణీ వ్యవస్థను గురించి ఆచరణాత్మకంగా జ్ఞానం పొందడం కోసం సబ్ స్టేషన్ యొక్క సింగిల్ లైన్ రేఖా చిత్రం గురించి ఫీడర్ సర్క్యూట్ బ్రేకర్,5 ట్రాన్స్ఫార్మర్ లోడ్ బ్రేక్స్ స్విచ్లు, సబ్ స్టేషన్ లో వివిధ భాగాల గురించి అసిస్టెంట్ ఇంజనీర్ ఏ శివనాగిరెడ్డి విద్యార్థులకు వివరించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు అవగాహన కల్పించడానికి, వారిలో నైపుణ్యాలు పెంచడానికి, వారికి మంచి ఉపాధి అవకాశాలు కల్పించడానికి, లెర్నెట్ స్కిల్స్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు ఎన్. రాంబాబు, కె కిషోర్, ఓ రవి, వృత్తి విద్యాశిక్షకులు జి హాట్య నాయక్ పాల్గొన్నారు.

# బుగ్గన బడ్జెట్‌లో.. అంచనాల కొండంత... ఖర్చులు పిసరంత

- బడ్జెట్లో బాదులు తప్ప కొత్త అంశాలు లేని బడ్జెట్
- విద్యుత్, రిజిస్ట్రేషన్ చార్జీలు భారీగా పెంపు
- అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన జగన్
- బడ్జెట్ పై మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసరావు సెటైర్లు



నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా

ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రప్రసాద్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో అంచనాలు కొండంత.. ఖర్చులు పిసరంతగా ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు సెటర్లు వేశారు. గురువారం పిడుగురాళ్లలో పత్రికా ప్రకటన విడుదల చేశారు.

బుగ్గన బడ్జెట్ అంతా అంకెల గారడీనే..! బుగ్గన బడ్జెట్ అంచనాలు కొండంత.. ఖర్చులు పిసరంత ఉన్నాయన్నారు. రూ.13వేలకోట్ల రెవెన్యూ లోటును.. రూ.44వేలకోట్లకు, రూ.35 వేల కోట్ల ద్రవ్యలోటును రూ.60 వేల కోట్లకు పెంచిన ఘనత బుగ్గనదే నన్నారు. పన్నుల బాదుడు తప్ప బడ్జెట్ లో కొత్త అంశాలు ఏమీ లేవని ఎరపతినేని అన్నారు. ప్రస్తుతం ఏపీ అప్పులు రూ.11.58లక్షల కోట్లు జగన్ ప్రభుత్వం చేసిందన్నారు. మద్యం బాండ్లు - రూ.16,000కోట్లు. కార్పొరేషన్ హామీలు రూ.1,10,603 కోట్లు. కార్పొరేషన్ తనఖాలు - రూ. 94,928 కోట్లు. డిస్కమ్ బకాయిలు - రూ.27,284 కోట్లు. కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు - 95,400 కోట్లు ఉన్నాయన్నారు. వైఎస్ఆర్సిపి హయాంలో ఏపీ అప్పులు రెట్టింపు అయ్యాయన్నారు. 2019లో టీడీపీ తీసుకున్న దానికంటే 4 రెట్ల అప్పు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం తీసుకుందన్నారు. అప్పులాంధ్రప్రదేశ్‌గా ఏపీని జగన్ అండ్ కో మార్చిందన్నారు. వైసీపీ హయాంలో తీసుకొచ్చిన ప్రతీ స్కీము ఓ స్కామ్‌గా మారిందని ఆరోపించారు. వైసీపీ హయాంలో ధరలను పెంచడమే కాకుండా, అధిక పన్నుల భారం ప్రజ లపై మోపారన్నారు.రిజిస్ట్రేషన్, విద్యుత్ ఛార్జీలను జగన్‌సర్కార్ భారీగా పెంచిం దన్నారు. విద్యార్థులకు ఇచ్చే ట్యాబుల్లో రూ. వెయ్యి కోట్ల అవినీతి. నాడు - నేడు పేరుతో స్కూల్స్ కు రంగులు వేసి రూ.3 వేల కోట్ల అవినీతి చేశారని ఆరోపించారు. జగన్ అన్న విద్యా దీవెనలో 7లక్షల మంది విద్యార్థులకు కోత విధించారని ఆరోపించారు. మద్యం మీద వచ్చే డబ్బుతో జగన్మో హన్‌రెడ్డి ప్రభుత్వం నడుస్తోందన్నారు. నాసిరకం మద్యంతో 30 వేల మందిని జగన్మోహన్ రెడ్డి సర్కార్ పొట్టన పెట్టుకున్నారన్నారు. ఆరోగ్య శ్రీకి బడ్జెట్‌లో నిధులు కూడా అంతంత మాత్రమే... తల్లి బిడ్డా ఎక్స్‌ప్రెస్ రద్దు చేశారన్నారు.

ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం రద్దు చేశారు. 35 లక్షల పొదుపు గ్రూపులకు బడ్జెట్ లో మొండిచేయి చూపించారన్నారు . రైతు భరోసా ద్వారా లబ్ధిదారుల సంఖ్యను తగ్గించారు. సున్నా వడ్డీ పంట రుణాలను 5 లక్షల నుంచి 3 లక్షలకు కుదించారన్నారు. ఆక్వా రంగాన్ని బుగ్గన అథోపాతాళానికి తొక్కాడు, యూనిట్ విద్యుత్ పై రూ.2 వడ్డన. ఫిషింగ్ హార్బర్ ల నిర్మాణం పేరుతో బడా కాంట్రాక్టర్లకు జగన్మోహన్ రెడ్డి దోచి పెట్టారన్నారు . జీఓ నం. 217 ద్వారా మత్స్యకారుల కడుపు కొట్టారన్నారు . నేతన్ననేస్తం పేరుతో నేతన్నల బతుకుల్లో నిప్పులు పోశారన్నారు .నూలు,రంగులు, ముడిసరుకులపై సబ్సిడీలు రద్దు చేయడమే కాకుండా, బీసీ సంక్షేమం... సబ్ ప్లాన్ నిధులు రూ.75 వేల కోట్ల దారి మళ్లించారన్నారు . 30 పథకాలను రద్దు చేశారని ఎరపతినేని శ్రీనివాసరావు ఆరోపించారు.

# వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల మయం చేశారు

## జివి ఆంజనేయులు ఆగ్రహం



నరసరావుపేట మేజర్ న్యూస్

అసెంబ్లీలో ఆత్మస్తుతి పరనింద తప్ప మరొకటి లేదని, అంకెల గారడీ మోసం తప్ప బడ్జెట్ వలన ఉపయోగం లేదని, బడ్జెట్ మొత్తం అభూత కల్పనలేనని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు రాష్ట్రాన్ని అప్పుల పేరుతో లూటీ చేశారని, పేదల సంక్షేమం పేరుతో పెద్ద ఎత్తున దోపిడీకి తెరదీశారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వ బడ్జెట్‌పై సొంత పార్టీ నేతలే అసంతృప్తితో ఉన్నారని, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే, ప్రజలకు మేలు చేసే ఒక్క అంశం కూడా జగన్ రెడ్డి సర్కార్ ఇన్నేళ్లలో ప్రవేశ పెట్టిన బడ్జెట్లలో కనిపించలేదన్నారు. పల్నాడు, ప్రకాశం జిల్లాలో రైతులు కరువుతో అల్లాడిపోతున్నారని, నిన్న ప్రకటించిన బడ్జెట్‌లో వరికెపూడిసెల ప్రాజెక్టుకు నిధులు కేటాయించకుండా పల్నాడు ప్రజలకు తీరని ద్రోహం చేశారన్నారు. సోషల్ మీడియాలో ఫేక్ పోస్టులతో వైసిపి నీచ రాజకీయాలు చేస్తుందని, బిజేపి కాళ్లపై పడటం, కాళ్ళు మొక్కటం వైకాపా సంస్కృతే కానీ తెలుగు దేశానికి ఆ అవసరం లేదని అన్నారు. వైసిపి నాయకులు ఫిర్యాదు చేస్తే పోలీసులు పట్టించుకుంటారు. కానీ టిడిపి నేతలు ఫిర్యాదు చేస్తే చర్యలు ఉండవన్నారు. డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ నరసరావుపేటలో ఎమ్మెల్యే గోపిరెడ్డి హత్య రాజకీయాలు ప్రోత్సహిస్తున్నారని, పల్నాడు ఎస్పీ వైసీపీ కండువా కప్పుకొని పని చేస్తున్నారన్నారు. తురిమెల్ల గ్రామంలో పట్ట పగలే మా కార్యకర్త శ్రీనివాసరావు పై వైసీపీ మూకలు దాడికి తెగబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నరసరావుపేట నియోజకవర్గంలో మీరు చేసిన పాపాలే రాబోయే రోజుల్లో శాపాలుగా మిమ్మల్ని నాశనం చేస్తాయని, నరసరావుపేటలో రాబోయే ఎన్నికల్లో వైసిపికి డిపాజిట్‌లు కూడా రావని, టిడిపి జెండాని ఎగుర వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు, మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి మన్నన్ షరీఫ్, జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు.. మన రాజేష్

## ఆకలి తీరుస్తున్న అన్నదాత మన రాజేష్

చిలకలూరిపేట మేజర్‌న్యూస్:

పట్టణంలో ఆకలితో ఏ ఒక్క పేదవాడు ఉండకూడదు అనే లక్ష్యంతో మన జగనన్న క్యాంటిన్. ద్వారా అడ్డ రోడ్డు సెంటర్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు ఏర్పాటుచేసిన జగనన్న ఉచిత భోజన క్యాంటీన్ నిత్యం వందలాది మంది పేదల ఆకలి తీరుస్తోంది. మన ఊరు. మన రాజేష్ విజయీ భవా అంటూ చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజానీకం నినదిస్తోంది. గురువారం భోజనం కాంటీన్ వద్ద 28వ వార్డు వైఎస్ ఆర్సిపి యూత్ ప్రెసిడెంట్ పఠాన్ సుభాని ఖాన్, షకురు, బాజీ, ముల్లా, షేక్ బాషా పలువురు పాల్గొని సేవలందించారు.




# విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం చేపట్టిన "నేటి దినపత్రిక సూర్య" అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు జిల్లాలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులు కావలెను.

ఆసక్తిగల వారు సంప్రదించగలరు.

చిలకలూరిపేట రూరల్,
నాదెండ్ల, నరసరావుపేట రూరల్,
నరసరావుపేట క్రైం, బెల్లంకొండ, ముప్పాళ్ళ,
అచ్చంపేట, క్రోసూరు, అమరావతి,
రొంపిచర్ల, నకరికల్లు

బి.నరసింహారావు, బ్యూరో ఇన్‌చార్జి
సెల్ : 98499 96624